# చెడుపై మంచి సాధించిన విజయమే దసరా పండుగ

**– నగర మేయర్ గుండు సుధారాణి**

## రంగశాయిపేటలోని రావణ బొమ్మకు నిప్పంటించిన నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ (వాయిస్ టుడే): చెడుపై మంచి సాధించిన విజయాన్నే మనందరం విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం రోజున రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి రావణ బొమ్మ కు నిప్పంటించినారు.

అంతకుముందు దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలతో మహంకాళి గుడి ఆవరణకు చేరుకున్న అనంతరం కరుణాకర్ బృందంచే ఆర్కెస్ట్రా ప్రోగ్రాం ఏర్పాటు చేసినారు. వివిధ రకాల మిరుమిట్లు కొలిపే బాణా సంచాలను ఉత్సవ సమితి ప్రతినిధులు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ ఆనాడు రావణుడి ఆగడాలను అరికట్టడానికి శ్రీరాముడు రావణుని సంహరించినాడని అప్పటినుండి ఈరోజునే మనందరం దసరా పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ మహంకాళి గుడి ఆవరణలో రావణవధ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన దసరా ఉత్సవ సమితి ప్రతినిధులందరినీ అభినందిస్తున్నానని, ముందు ముందు కూడా ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఇక్కడికి విచ్చేసిన ప్రజలందరికీ ఈ సందర్భంగా గుండు సుధారాణి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీనియర్ పాత్రికేయులు శెంకేషి శంకర్ రావు మాట్లాడుతూ రావణవధ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చి పండుగలన్నింటిని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రంగశాయిపేట ప్రాంతానికి ఒక చరిత్ర ఉందని, ఇక్కడ చాలా దేవాలయాలు ఉన్నాయని, అందులో పురాతనమైన శ్రీ రంగనాయక స్వామి దేవాలయ అభివృద్ధికి అందరూ తోడ్పాటును అందించాలని కోరారు. దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ పెద్దలు ప్రారంభించిన ఈ రావణవధ కార్యక్రమాన్ని 2002 వ సంవత్సరం నుండి గత 23 సంవత్సరాలుగా మా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి చేయూతనందించి ప్రోత్సహిస్తున్న స్థానిక పెద్దలకు, పురప్రములకు, అన్నివర్గాల ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ముందు ముందు కూడా అందరి సహకారంతో ఈ రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ రావణవధ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ మరియు ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మా ఉత్సవ సమితి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్ ఉత్సవ సమితి నాయకులు ముత్తినేని రామమూర్తి, పరికిపండ్ల రాజేశ్వర్, కొక్కొండ భాస్కర్, మండల లక్ష్మయ్య, నాయిని అశోక్, డాక్టర్ పోతు దర్శనం, పలుపదాసు రాజశేఖర్, కోట శ్రీధర్ కుమార్, పాకాల మనోహర్, బక్కి వంశీ, ఆడెపు రఘు, గుండు నవీన్ కుమార్, కత్తెరపల్లి వేణు, ఎలుగు అశోక్, బజ్జూరి వీరేశం, పస్తం బిక్షపతి, వంగరి శ్రీనివాస్, దేవునూరి వెంకటేశ్వర్లు, అల్లం వీరస్వామి తదితరులతో పాటు ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వనమా ఆశీస్సులు కోరిన తెల్లం వెంకట రావు




భద్రాచలం, అక్టోబర్ 24 (వాయిస్ టుడే): మాజీ మంత్రి, కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ను భద్రాచలం బిఆర్ యస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావు పాల్వంచ లోనీ వారి స్వగృహం లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ ఇరువురు పరస్పరం విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న వనమా భద్రాచలం లో బిఆర్ఎస్ పార్టీ ప్రచార తీరుతెన్నులు అడిగి తెలుసుకున్నారు. 6 ప్రచారం లో అనుసరించాల్సిన పద్దతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వనమా తెల్లం కు పలు సూచనలు చేశారు. భద్రాచలం లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పరిణామాలు గురించి తెల్లం వనమా కు వివరించారు. తన గెలుపు కోసం వనమా సహకారాన్ని కోరినట్లు తెల్లం తెలిపారు. రాజకీయ కురువృద్ధుడు అయిన వనమా వెంకటేశ్వరరావు కు భద్రాచలం ప్రాంతం లో బంధువులు, రాజకీయాలకు అతీతంగా తన సామాజికవర్గం కు చెందిన సన్నిహితులు పెద్ద సంఖ్య లో ఉన్నారు. ఈ దృష్ట్యా స్వయంగా తెల్లం వెంకట్రావ్ విజయం ను కాంక్షిస్తూ భద్రాచలం నియోజక వర్గంలో పర్యటిస్తానని వనమా భరోసా ఇచ్చినట్లు తెల్లం వెంకట్రావు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం

## నర్సంపేటలో ఖాలి అవుతున్న బి ఆర్ ఎస్ పార్టీ

నర్సంపేట(వాయిస్ టుడే): గిరిజనులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే – దొంతి నేడు నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజుపేట గ్రామం నుండి 30 కుటుంబాలు గార్ల గడ్డ తండా నుండి 30కుటుంబాలు మరియు చింతగడ్డ తండా నుండి 30 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా అహ్వానించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు 12% రిజర్వేషన్ కల్పిస్తాం అని అన్నారు గతంలో గిరిజనులకు అండ దండగ ఉంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు డిసెంబర్ 3న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులకు పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి ఆధుకునే భాధ్యత తమదే అన్నారు నవంబర్ 30 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ యొక్క అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి ఈ దివాలకోరు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మంద రమేష్, తండ శ్రీధర్,నూనె నరసయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# కొండా మురళీ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహిళా కాంగ్రెస్ నాయకులు

వరంగల్ ( వాయిస్ టుడే) : మాజీ యం ఎల్ సి కాంగ్రెస్ నాయకులు కొండ మురళిధర్ రావు జన్మదినం సందర్బంగా గ్రేటర్ వరంగల్ 42 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోమ లక్ష్మి సోమవారం నాడు అయన ను వారి నివాసం కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు విజయ దశమి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా సెక్రెటరీ, జి.పుష్ప, దాసరి రాజేష్, బొట్ల ప్రసాద్,కొమ్మ సందీప్ కుమార్,కుసుమ సతీష్, దామెర రాజ్ కుమార్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

నర్సంపేట(వాయిస్ టుడే): ఖానాపూర్ మండలం అయోధ్య నగర్ గ్రామ కాంగ్రెస్,భాజపా లకు చెందిన 50 కుటుంబాలు నేడు నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసిన ODCMS ఛైర్మెన్ గుగులోత్ రామస్వామి నాయక్ , ఖానాపూర్ మండల ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, నియోజకవర్గ యూత్ కన్వినర్ గోగుల రానా ప్రతాపరెడ్డి , ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు క్లస్టర్ ఇంచార్జ్ గుడిపుడి నాగేశ్వర రావు మరియు అయోధ్య నగర్ సర్పంచ్ జర్పుల అశోక్, ఉప సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కూస లింగమూర్తి , గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గోనె రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దొంతి




నర్సంపేట (వాయిస్ టుడే): దుగ్గొండి మండలం కేశవ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధర్సండే రాజేశ్వర్రావు కుమారుడు రజనీకాంత్ మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దొంతి మాధవరెడ్డి ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు బొంపెల్లి ధేవేందర్ రావు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి ఒలిగే నర్సింగరావు నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బాణోత్ లక్ష్మణ్ నాయక్ గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ యువజన కాంగ్రెస్ అద్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి దుగ్గొండి మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు నరిగే ప్రవీణ్ ,దుగ్గొండి మండల ఎస్సీ సెల్ అద్యక్షుడు మాదాసి సాంబయ్య మండల సీనియర్ నాయకులు కొత్తకొండ మొగిలి మట్ట రమేష్ మందపెల్లి గ్రామ పార్టీ అద్యక్షుడు రాజేశ్వరాచారి లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కన్నం చిరంజీవి కేశవ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు భద్రయ్య గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మున్నూరు కాపు ఆత్మీయ మహాసభ కరపత్రం విడుదల

నర్సాపూర్ రూరల్: మెదక్ జిల్లా కేంద్రంలో ఈనెల 29న నిర్వహించే మున్నూరు కాపు ఆత్మీయ మహాసభ కరపత్రాన్ని మంగళవారం నర్సాపూర్ లో మెదక్ జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్ పటేల్, ప్రధాన కార్యదర్శి గుండం శంకర్ పటేల్ ,కార్యదర్శి మహిపాల్ పటేల్ లు స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రం మెదక్ లో మున్నూరు కాపు సంఘం భవనానికి 60 గుంటల భూమితో పాటు రూ కోటి విడుదల చేసినందుకు కృతజ్ఞతగా మున్నూరు కాపు ఆత్మీయ మహాసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మున్నూరు కాపులు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత మండలి అధ్యక్షుడు సంగసాని శ్రీనివాస్ పటేల్, పట్టణ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ పటేల్, సంగసాని రాజు, సంగసాని నరేందర్, సంగసని క్రాంతి,నటరాజ్, బాధేప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నగర్, వ్యాపారస్తులను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన రాజ్ ఠాకూర్

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్. 24 (వాయిస్ టుడే) గోదావరిఖని. ఎన్నికల ప్రచారంలో భాగంగా, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ఏరియాలో మంగళవారం సాయంత్రం వ్యాపారస్తులను ప్రజలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... దుర్గామాత ఆశీర్వాదాలతో రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వ్యాపారస్తుల వ్యాపారాలు మంచిగా జరిగి వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని దుర్గామాతను కోరారు.. ఈ ప్రాంతాన్ని బొందలు గడ్డగా చేసి వలస పోయే విధంగా సీఎం కేసీఆర్ స్థానిక శాసనసభ్యులు చేశారని ఆరోపించారు. ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీ నగర్ లోని వ్యాపారస్తులందరూ మున్సిపల్ కార్పొరేషన్ కు అత్యధిక పనులు చెల్లిస్తున్నప్పటికీ షాపింగ్ వచ్చే ప్రజలకు కనీసం మూత్రశాలలు గాని, మంచినీటి సదుపాయాలు కానీ, మరీ ముఖ్యమైన పార్కింగ్ కు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని, అసెంబ్లీలో ఈ ప్రాంత సమస్యలను ప్రస్తావించి రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి నాకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులు రాజ్ ఠాకూర్ ను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో గాయపడ్డ మహిళను ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే చందర్...!

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్ 24 (వాయిస్ టుడే) గోదావరిఖని. ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డుమీద వెళ్తున్న ఎమ్మెల్యే కోరు కంటి చందర్, రోడ్డు ప్రక్కన ప్రమాదంలో గాయపడిన మహిళను చూసి ఎమ్మెల్యే చందర్ కారు ఆపి. మహిళ గాయాలను చూసి నడవలేని, స్థితిలో ఉన్న మహిళను తన కారులో ఆసుపత్రికి తీసుకు వెళ్ళాడు. రామగుండం శాసన సభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్ సోమవారం గోదావరిఖని పట్టణంలోని రాజేష్ థియేటర్ సమీపంలో ప్రమాదంలో గాయపడి రోడ్లుపై పడిన మహిళను ఎమ్మెల్యే కారులో ఆస్పత్రికి తరలించారు. ఫోన్ ద్వారా మహిళా ఆరొగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మానవత్వం చాటిన రామగుండం నియోజకవర్గం కోరుకంటి చందర్ ప్రజలంతా అభినందించారు.

# మంత్రి ఈశ్వర్, ఎమ్మెల్యే చందర్ చండీ హెూమం

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్. 24 (వాయిస్ టుడే) గోదావరిఖని. విజయదశమి పురస్కరించుకొని గోదావరిఖని. స్టేడియం సమీపంలో జయదుర్గాదేవి ఆలయంలో సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్. కలిసి ఘనంగా అమ్మవారి ఆలయంలో చండీ హెూమం నిర్వహించారు. ఆమ్మవారిబదయతో రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో వర్దిలాలని వారు ఈ హెూమం నిర్వహించారు.



## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా ఆయుధ పూజ



వాయిస్ టుడే వరంగల్ జిల్లా క్రైమ్: దసరా పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ గారు ముఖ్య అతిధిగా హాజరయి ఆయుధాలతో పాటు, యం.టి విభాగంలోని వాహనాలకు పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శమీ వృక్షం వద్ద పోలీసు కమిషనర్ ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బందికి శమీ వృక్ష పత్రాలు, మిఠాయిలను అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుకూ చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయ దశమి పండుగను నిర్వహించుకుంటున్నామని, సమాజంలో చెడు పారద్రోలేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తుందని. ప్రతి ఒక్కరు తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తి ఆకాంక్షిస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికి పోలీస్ కమిషనర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, అబ్దుల్ బారి , అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసిపిలు నాగయ్య, అనంతయ్య, జితేందర్ రెడ్డి , మధుసూధన్, కృష్ణ, రమేష్ కుమార్, ఆర్.ఐలు శ్రీనివాస్, శ్రీధర్, పర్జున్ రాజు, చంద్రశేఖర్, ఉదయబాస్కర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ తోపాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అరూరి

వాయిస్ టుడే వర్ధన్నపేట: గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ పెగడపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ దామెర సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం గుండ్ల సింగారం గ్రామానికి చెందిన మాదాసి నిమ్మమ్మ గారు ఆనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## పెద్దన్న గెలుపే లక్ష్యంగా యూత్ మీట్

### శానబోయిన రాజ్ కుమార్

నర్సంపేట (వాయిస్ టుడే): దుగ్గొండి మండలంలోని ముద్దునూరు, బిక్కాపల్లి,బొబ్బరోని పల్లి మూడు గ్రామాల యూత్ సమావేశాన్ని నియోజక వర్గ యూత్ కన్వీనర్ శానాబో యిన రాజ్ కుమార్ నిర్వహించారు. ఈ యొక్క సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొని నర్సంపేట నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న పెద్ది సుదర్శన్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటించి పెద్ది గెలుపు కొరకు తప్పక కృషి చేస్తామనీ ఈ సందర్భంగా ఏకవాక్కుగా డిక్లరేషన్ ఇచ్చారు. నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కాలేజ్ మరియు జిల్లా ఆస్పత్రితో పాటు, అన్ని విధాలా అభివృద్ధి, రైతులకోసం పైలెట్ ప్రాజెక్టులు, పలు రకాల సబ్సిటి వ్యవసాయ యంత్రాలు, లక్ష మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ది సాధించిన ఘనత గత పాలకులతో పోల్చితే చాలా ఎక్కువే అందుకే మా సంపూర్ణ మద్దతు పెద్దికే అంటున్న స్థానిక యువత. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,క్లస్టర్ బాధ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ క్లబ్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో , వాల్ పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించిన పెద్ది

నర్సంపేట (వాయిస్ టుడే): నర్సంపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో జరిగిన అభివృద్ధికి సంబంధించిన ఎన్నికల మేనిఫెస్టో, కర పత్రాలను, స్టికర్లను ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీను మున్సిపల్ వైఎస్ చైర్మన్, నర్సంపేట AMC చైర్మన్, మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ చైర్మన్, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# విజయదశమి వేడుకల్లో పాల్గొన్న నన్నపునేనీ

వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో: ఉర్సు రంగలీలా మైదానంలో దసరా ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో జరిగిన విజయదశమి వేడుకల్లో పాల్గొన్న శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్,ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,ఎంపీ పసునూరి దయాకర్,కార్పోరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయాన్ని మనము విజయదశమిగా దసరాగా జరుపుకుంటాము ఈ పండుగ వేళ ప్రజలంతా సుఖ సంతోషాలతో పండగ జరుపుకొని ఎల్లప్పుడూ హాయిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు రావణాసుర వద ఆద్యంతం ప్రజలను ఆకట్టుకుంది కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపినారు.

## బిజెపి కార్యకర్త కుటుంబ సభ్యులపై వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అనుచరుడు దాడి

వరంగల్ (వాయిస్ టుడే): బిఆరెస్ గుండాల దాడులు రోజు రోజుకు మితిమిరి పోతున్నయ్. ఎర్రబెల్లి ప్రదీప్ రావు అభిమాని బిజెపి కార్యకర్త కర్నె వరుణ్ సోదరుడైన సాఫ్ట్వేర్ ఉద్యోగి కర్నే వంశీ పై లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్మెల్యే నరేందర్ అనుచరుడు బిఆరెస్ గుండా వేముల భూపాల్ భౌతిక దాడి చేసినాడు . బిజెపి కార్యక్రమాలలో చురుకుగా ఉన్నందుకు అక్రోషం తో మంగళవారం నాడు ఇంటి వారి ఇంటి మీదికి పోయి నేను ఎమ్మెల్యే మనిషిని అంటూ బిజెపిలో తిరుగుతావురా అంటూ దుర్భషాలడుతూ అతని పై భౌతిక దాడికీ పాల్పడినాడు . ఈ దాడి చేసే సమయంలో అక్కడే ఉన్నటువంటి పోలీస్ సిబ్బంది పై కూడా దుర్భాషలాడి అతని యొక్క గుండాయిజాన్ని వారిపై చూపించాడు. ఈ సంఘటన అనంతరం భాధితుడు వరుణ్ వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (CP) కి, పోలిస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు కూడా ఎమ్మెల్యే మనిషి అని చిత్తశుద్ధి చూపకుండా విచారణ జరిపి ఆ బిఆరెస్ గుండాను కఠినంగా శిక్షించాలని బిజెపి శ్రేణులు కోరాయి. ఈ దాడిని తీవ్రస్థాయిలో ఖండిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోని నిందుతుని శిక్షించాలని ఒక ప్రకటనలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు మరియు బిజెపి నాయకులు తెలియజేశారు. ఇకపై అయినా ఇలాంటి గూండా రాజకీయాలకు, గూండా ఎమ్మెల్యేలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మరి ఒకసారి బీజేపీ నాయకులు అన్నారు .



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించిన సెమీ పూజ కార్యక్రమం

మధిర అక్టోబర్ 24:( వాయిస్ టుడే ప్రతినిధి) శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దసరా పండగ సందర్భంగా జమ్మి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి నాము అని తెలియజేసినారు. ఈ రోజున చివరి రోజు సందర్భంగా సమీ వృక్షం జమ్మి చెట్టు దగ్గర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు సకల సదుపాయాలతో ఎటువంటి ఆటంకం లేకుండా అమ్మవారిని దర్శించుకుని భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే ఈ నవరాత్రి రోజులు ప్రతి ఒక్క భక్తుడు సహకరించినందుకు పేరుపేరునా దేవాలయ కమిటీ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మరియు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు



## ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా : ఎమ్మెల్యే వనమా

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో వాయిస్ టుడే24): కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు తనకు దైవంతో సమానమని తనను ఇంతటి వాడిని చేసిన వారి రుణం తీర్చుకోలేనిదని ఊపిరి ఉన్నంత వరకూ వారికి సేవ చేస్తానని మాజీ మంత్రి కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు అన్నారు.... ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం లక్ష్మి దేవిపల్లి మండలం చాతకొండ, హామాలి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, చాతకొండ అంబేద్కర్ కాలనీ, సాటివారిగూడెం ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని మాట్లాడారు... ఇంటింటికీ తిరిగి %ఎతీం% ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో గత ఐదు ఏళ్లలో 3000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు... రోడ్లు డ్రైనేజి, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, అంతర్గత రోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధి, పార్కుల నిర్మాణం జరిగిందని చెప్పారు.... కరోనా సమయంలో 60 వేల కుటుంబలకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి కష్ట కాలంలో పేద ప్రజలు పస్తులు లేకుండా కాపాడు కున్నామని పేర్కొన్నారు... తనను మరోసారి ఆదరిస్తే నియోజవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు... మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. తొలుత ఎమ్మెల్యే వనమా తమ గ్రామానికి వస్తున్నారని తెలుసుకున్న స్థానిక ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చి స్వాగతం పలికారు... మహిళలు కుంకుమ బొట్టు పెట్టి హారతులు ఇచ్చారు... తమ అభిమాన నాయకుడితో నృత్యాలు చేసారు.. వనమా సైతం వారితో అడుగులో అడుగు కలిపి వారిని ఉత్సాహ పరిచారు... ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, %ఓజ్ష్% వైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, బత్తుల వీరయ్య స్థానిక ప్రజాప్రతినిధి సుందర్ తదితరులు పాల్గొన్నారు,

## మాగనూర్ మండల కేంద్రం లో ఎమ్మార్పిస్ విశ్వరూప మహాసభ ఇంటింటిప్రచారం

మక్తల్ అక్టోబర్ 24 (వాయిస్ టుడే): ఎమ్మార్పీఎస్ మాగనూర్ మండల ఇంచార్జి మణిగిరి క్రిష్ణ ఆధ్వర్యంలో మాగనూర్ మండలంలో ఇంటింటి ప్రచారంనిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పిస్ నియోజకవర్గ ఇంచార్జి బోడి తేజ మాదిగ మాట్లాడుతూ నవంబర్ 07 న హైదరాబాద్ మహానగరంలో జరుగు విశ్వరూప మహాసభ విజవంతం చేయడానికై నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గనికి తేదీ 30-10-2023 న మందక్రిష్ణ మాదిగ వస్తున్నాడు కావున మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులు, వికలాంగుల హక్కుల నాయకులు మహాజన నాయకులు అన్ని రాజకీయ పార్టీల మాదిగ నాయకులు కార్యకర్తలు అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరుతూ %ంఎ% లకు ఏబీసీడీ వర్గీకరణ ఎంత అవసరమో వివరించారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బి వెంకటేష్,పి రాజు సర్పంచ్,బి మారెప్ప,డి వాబయ్య వెంకటేష్, వాబయ్య, నరసిహులు,పర్శురామ్, శ్రీకాంత్, లక్ష్మన్,కున్సీనరసింహ. తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరులో అంబరాన్నంటిన రావణవధ వేడుకలు

**శక్తిస్థల్‌కు భారీగా తరలివచ్చిన జనం.**

**మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి.....**

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి**

తొర్రూరు, అక్టోబర్ 24 ( వాయిస్ టుడే): తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థలం వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన రావణాసుర వద వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. తారాజువ్వల వెలుగులు, జబర్దస్త్ కళాకారులప్రదర్శనలు, పాండవ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, శ్రావణ్ ఈవెంట్ బృందం ఆధ్వర్యంలో డ్యాన్సులు ప్రజల ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ శాఖరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కార్యక్రమం లో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ కోసం శ్రీరాముడు రావణాసురుడిని వధించి లోక కళ్యాణం కోసం పాటు పాడడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రజలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చెడ్డవాళ్లను ఆదరించకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని కోరారు. తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపడం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో తొర్రూరు.. ప్రస్తుతం తోరూర్ పట్టణానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎలక్షన్ కోడ్ మూలంగా పనుల నిర్వహణలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయన్నారు. రాష్ట్రంలోనే తొరూరును మోడల్ మున్సిపల్ గా మార్చడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మరోసారి తనకు ఆశీర్వాదం అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 20 ఏళ్లుగా నిరంతరాయంగా డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రావణాసుర వధ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అయన కొనియాడా రు.వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ పండుగ సమయాల్లో మనుషుల మధ్య మరింత అనుబంధాన్ని పెంచే విధంగా సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించే విధంగా వేడుకలను కొనసాగించడం హర్షినియమన్నారు. జబర్దస్త్ కళాకారుడు రాజమౌళి, ప్రముఖ యాంకర్ రాములమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఉత్సవ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ధరావత్ రాజేష్ నాయక్, కుర్ర శ్రీనివాస్, బిజ్జాల అనిల్, పొద్దుటూరు గౌరీ శంకర్ ,ధరావత్ జై సింగ్,%ఎ% సంకటాల సోమేశ్వర్ ,జాటోత్ సురేష్, నడిగడ్డ శ్రీనివాస్, సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మక్తల్ అసెంబ్లీ నుండి ఏనుగును ప్రగతి భవన్‌కి పంపిద్దాం

**బహుజన తెలంగాణ రాజ్యాన్ని సాధించుకుందాం**

**బిఎస్పి జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్**



మక్తల్ అక్టోబర్ 24 (వాయిస్ టుడే) బహుజన సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా వాకిటి ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కుటుంబ పాలన అంతం చేయబోతున్నారని ప్రజాస్వామిక అందరి బహుజన తెలంగాణను శ్రీకారం చుట్టబోతున్నారని కేసీఆర్ మీద ప్రజలకు విశ్వాసం లేదని బూటకపు హామీలు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఒకవైపు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రస్తుతం పాలిస్తున్న బిజెపి ఏం చేస్తుందని గుర్తు చేశారు కావున ఈసారి బహుజన రాజ్యాన్ని కోరుకుంటున్నారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన రాజ్యాధికార యాత్ర ద్వారా 41,648, కిలో మీటర్ల, 3,886 గ్రాలము తిరిగి ప్రజల కష్టాలు కన్నీళ్లను చూసి అనగారిన వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడని తెలియజేశారు . కావున ఈసారి బహుజన సమాజ్ పార్టీ ఏను గుర్తుకు ఓటు వేసి మన మక్తల్ అసెంబ్లీ నుండి ఏనుగును ప్రగతి భవన్ కు పంపించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిందిగా ప్రజలు ఆశీర్వదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇన్చార్జి అర్జున్ రాజ్ జిల్లా మైనార్టీ కన్వీనర్ మహమ్మద్ అమీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరేందర్ మక్తల్ నియోజకవర్గం ఇన్చార్జి పాలెం వెంకటయ్య మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గువ్వల తిరుపతి ప్రధాన కార్యదర్శి కె వి నరసింహ మక్తల్ మండల అధ్యక్షుడు పరుశురాం మాగనూరు మండల ఉపాధ్యక్షుడు హాజీ బాబా మక్తల్ మండల మైనార్టీ కన్వీనర్ జానీ బాబా ఉట్కూరు మండల నాయకులు గౌతమ్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన జనంపల్లి అనిరుద్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ని జడ్చర్ల నియోజకవర్గం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి, రాజాపూర్ మండలంలోని చోక్కంపెట్ గ్రామంలో మంచాల రాములు(50) అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోఆర్డినేటర్ కృష్ణయ్య రాజపూర్ మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్ విలేజ్ ప్రెసిడెంట్ శివ ఉపాధ్యక్షులు రాజు చెన్నకేశవులు యూత్ అధ్యక్షుడు రవి సోషల్ మీడియా ఇన్చార్జి కుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీలో చేరుకలు

మహబూబ్ నగర్ (వాయిస్ టుడే): మహబూబ్ నగర్ టౌన్,45వ వార్డ్ టిడి గుట్ట, పాతతోటకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పవన్ కుమార్, ప్రవీణ్, నరేష్, మణికంఠ, చెన్నకేశవులు, నాగరాజు, శ్రీధర్, బాలకృష్ణ యాదవ్ బాలామణి, లక్ష్మమ్మ, సాకలి లక్ష్మమ్మ, పూసల లక్ష్మమ్మ, సుశీల సహా సుమారు వంద మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ లో ఉన్న పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా గొర్రె కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరాయపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున యువత కాంగ్రెస్‌లోచేరడం సంతోషకరం: బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- సీఎం కేసీఆర్ ఈ పదేళ్లపాలనలో నిరుద్యోగులను నిండా ముంచారని బీర్ల ఐలయ్య ఆరోపించారు. మంగళవారం యదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామం నుండి సుమారు 200మంది యువకులు,అదేవిధంగా రాజాపేట మండలం పారుపల్లి గ్రామ సీనియర్ బిఆరెస్ పార్టీ నాయకుడు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే గా బీర్ల ఐలయ్య ని గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దళిత సీఎం తో పాటు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి సీఎం మోసం చేశారని ఆయన మండిపడ్డారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని చెప్పి కెసిఆర్ ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో మూడు లక్షలు ఇస్తామని ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. నీళ్లు,నిధులు,నియామకాలని చెప్పి ఏర్పాటు చేసుకున్న ఏ ఒక్క పని సహకారం కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కేసీఆర్ తన కుటుంబంలో మాత్రం అందరికీ పదవులు కట్టబెట్టుకున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో భానుచందర్, ఉపేందర్, కృష్ణమూర్తి,నరేష్, రఘు, నరసింగరావు ,శ్రీకాంత్ శేఖర్, మల్లేష్, కరుణాకర్, నరేష్, కృష్ణారెడ్డి, శ్రవణ్ కుమార్, భరత్, వెంకటేష్, మధు సాయి, మధు, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



## ఉట్నూర్ మండలం పలు గ్రామాలలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు

ప్రజలకు స్పష్టంగా వివరించిన శ్రీ జాదవ్ రామ్ కిషన్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో 24 అక్టోబర్: అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీ పథకాలు తేదీ 23-10-2023 సోమవారం రోజున పలు ప్రాంతాలలోని గ్రామాల లో గడప గడప కు వెళ్లి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలతో స్పష్టంగా వివరించిన పరిశ్రమల శాఖ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శ్రీ జాదవ్ రామ్ కిషన్ నాయక్ ఉట్నూర్ మండలంలోని కొమ్ముగూడ, తుకారం గూడా, గోండు గూడ, పెద్ద గంగాపూర్ మరియు దేవా నగర్, నాయకప్పుగూడ గ్రామాల్లో ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మరియు గ్రామ సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం జాదవ్ రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది ప్రజా సమస్యలను వెంటనే స్పందించి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు వృద్ధులకు ఆసరా పెన్షన్ రైతులకు పోడు భూముల పట్టాలు ఇస్తామని అన్నారు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ నిలిపివేస్తామని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏడుకొండ విజయసాగర్ నాగపూర్ ఉపసర్పంచ్, దామెర కనకారావు, మడావి లక్ష్మీకాంత్ , మంగులాల్ చౌహాన్, భానోత్ రవి, ఈరాల కొమురయ్య, సత్తయ్య, కోట్నాక్ లచ్చు పటేల్, ఆడ గణపతి, శ్రీమతి కోవా గిరిజ బాయ్, ఆంబోతు రంగీ బాయ్, మడావి మేఘరాజ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శివాజీ కాంబ్లే కూతురు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న గండ్రత్ సుజాత

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో 24 అక్టోబర్: అదిలాబాద్ జిల్లా పట్టణంలో. 22 అక్టోబర్ రాత్రి ఎస్ టి యు భవనంలో ఘనంగా నిశ్చితార్థ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహు సంఖ్యల్లో నాయకులు కార్యకర్తలు బంధువులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శివాజీ కామ్లే తన కూతురు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు మరియు ముఖ్య అతిథి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత బహుజన్ ముక్తి పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు సూర్యకాంత్ కాంబ్లే పాల్గొన్నారు మరియు ఆశన్న మాజీ మార్కెట్ కమిటీ అల్లూరి సంజీవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి నీ మర్యాదపూర్వకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలకు నాయకులకు బంధువులకు అభినందించి ధన్యవాదాలు తెలిపారు పలువురు



## కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు: ఎమ్మెల్యే వనమా

(భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో వాయిస్ టుడే24) బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు వరుస లక్ష్మయ్య, కారం నరసింహారావు, వాసా శంకర్, వజ రాణి, పున్నం రాధా, వజ్రా రామకృష్ణ, దాచి అశోక్ మరియు సాటివారిగూడెం కి చెందిన 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మండల కమిటీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, డైరెక్టర్ శేషాద్రి వినోద్, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, బర్ల రత్నాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, రైతు సమన్వయ కమిటీ సభ్యులకు కృష్ణార్జునరావు, తుప్పురి ప్రసాద్ స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే24): పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా రేపు ఉదయం 6 గంటలకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ నుండి ఈ ర్యాలీ ప్రారంభమయ్యి ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద U టర్న్ తీసుకుని రైల్వే స్టేషన్,బస్టాండ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి విద్యానగర్ కాలనీ బైపాస్ వద్ద U టర్న్ తీసుకుని మరలా పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్, గోధుమ వాగు బ్రిడ్జి మీదుగా రామవరం,2టౌన్ పోలీస్ స్టేషన్ నుండి రుద్రంపూర్ పార్క్ వరకు సాగుతుంది... కావునా మీడియా మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనగలరని మనవి.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**డి వై ఏఫ్ ఐ.జిల్లా అధ్యక్షుడు.గంతుల మహేష్**

ముస్తాబాద్ అక్టోబర్ .24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామంలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో సొసైటీ, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతుల నుండి సంబంధిత అధికారులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా గతంలో ఉన్నటువంటి అన్ని సొసైటీ మరియు ఐకేపీ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఇప్పటికే కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలని అన్నారు . గత 20,25 రోజులుగా అనేక మంది రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి అధికారులు కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి ఉన్నదన కావున అధికారులు ఇప్పటివరకు పలాన రోజు ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేస్తామని నేటికి స్పష్టమైన తేదీని ప్రకటించకపోవడం చాలా దారుణమని అన్నారు.గత పంటకూడ వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని, రైతులు పోయిన పంటకాలంలో కొనుగోలు సెంటర్లో వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ నానా ఇంబ్బందులు పడ్డారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో కలిసి సంబంధిత అధికారుల ఆఫీసులో ముట్టడిస్తామని అన్నారు



## గడప-గడపకు బిజెపి సంక్షేమ పథకాల వివరణ

గంగాధర, అక్టోబర్ 24 (వాయిస్ టుడే) బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం లోని ప్రజలందరూ బిజెపికి మద్దతు ఇవ్వాలని చొప్పదండి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొడిగె శోభ అభ్యర్థించారు. మంగళవారం గంగాధర మండలంలోని బూరుగుపల్లి, లింగంపల్లి, మర్రిగడ్డ, సర్వ రెడ్డిపల్లి గ్రామాలలో బొడిగె శోభ పర్యటించి కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ గడపగడపకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి బొడిగె శోభ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన చరమగీతం పాడడం కోసం బిజెపి పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఎంతో అవసరం ఉందని గ్రామాలలో పేద ప్రజలకు 9 సంవత్సరాలలో కనీసం ఒక్క ఇల్లు కట్టించిన దాఖలాలు లేవని, కొత్త పెన్షన్లు లేవని, కొత్త రేషన్ కార్డు లేవు, ఇంటికో ఉద్యోగం, ఊరుకో ఉద్యోగం ఇవ్వలేదని, తెలంగాణ ప్రజలు ఓటు ద్వారా ఈ కల్వకుంట్ల కుటుంబానికి కేసీఆర్ కు, బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ గ్రామాలకు అందిస్తున్న నిధులు, అభివృద్ధి ఫలాల గురించి కరోనా కష్ట కాలం నుండి నేటి వరకు సామాన్య ప్రజలకు అందిస్తున్న ఆహార ఉత్పత్తుల గురించి వివరించారు. చొప్పదండిలో భాజపా ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదిస్తే మరోసారి చొప్పదండి నియోజకవర్గంలో గతంలో చేసిన అభివృద్ధి కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఒక కుటుంబ సభ్యురాలుగా అందరికీ సేవ చేస్తానని అన్నారు. వివిధ గ్రామాలకు చెందిన యువకులు మాజీ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి బొడిగె శోభ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, బిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కల్యాణ్, మండల బిజెపి అధ్యక్షులు కోల అశోక్, ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్, ఉపాధ్యక్షులు రేండ్ల శ్రీనివాస్, బొమ్మ కంటి రాజిరెడ్డి, బిజెపి నాయకులు తల్లా రాజశేఖర్, దేశెట్టి శ్రీనివాస్, దయ్యాల ప్రణయ్, శ్రీధర్ మహేష్, శ్రీనివాస్, మల్లికార్జున్, తిరుపతి చంద్రశేఖర్, జాకీర్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా విజయదశమి వేడుకలు పాల్గొన్న చించోడ్ అభిమన్యు రెడ్డి

రాజాపూర్ : చెడుపై మంచి సాధించిన రోజే విజయదశమిని, బతుకమ్మ లాంటినల్తె తెలంగాణ పండుగలకు ప్రభుత్వం పెద్దపెద్ద వేస్తుందని బీఆర్ ఎస్ యువనేత నేత చించొడ్ అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఈమెరకు రాజాపూర్ మండల్ చోక్కంపెట్ గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన శమీ పూజలో యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ అర్జునుడు శమీ పూజ నిర్వహించి తన ధనుర్భాణాలను సేకరించిన తర్వాత యుద్ధంలో విజయం సాధించడం జరిగిందని, చెడుపై మంచి సాధించే విజయానికి ప్రతీక విజయ దశమి అని తేలిపారు. ఈ దసరా ఉత్సవాల్లో గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యనాయక్, ఉప సర్పంచ్ నీలమ్మ, వార్డు మెంబెర్స్ వన్నె రాజు, మంచాల నర్సింహులు, బోయ రాజు, కమలమ్మ, కో ఆప్షన్ అజీమోద్దీన్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎడవల్లి గెలుపు కోసం విస్తృతంగా పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే24): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లీ మండలం దన్బాద్ లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ బి.బ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్యా అధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓదయ్య,శంకరయ్య సమక్షంలో గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ఏర్పాటు చేసిన కార్యక్రమములో దన్బాద్,తండా,లో నిర్వహించిన కార్యక్రమములో ప్రతి ఇంటి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ యొక్క అరు గ్యారంటీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ,వారు చెప్పే సమస్యలు వింటు వారికి మనోధైర్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మి కష్టాలు తీరుతాయని ఎవరు కూడా బాధ పడవద్దు,ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అనుసరిస్తుంది గృహలక్ష్మి ప్రతి కుటుంబానికి 200వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుంది, ఇందిరమ్మ ఇళ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు అందిస్తుంది, చేయూత 4000వేల రూపాయలు నెలసరి ఫించిన్,10లక్షలు రాజీవ్ ఆరోగ్య భీమా అందిస్తుంది, రైతుభరోసా ప్రతి ఏటా రైతులకు,కౌలు రైతులకు 15000వేల రూపాయలు మరియు వ్యవసాయ కూలీలకు 12000రూ, వరి పంటకు 500రూ బోనస్, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2500రూ వారి ఖాతాల్లో జమ అవుతుంది, 500రూ గ్యాస్ సిలిండర్,ఆర్టీసి బస్సులో ఉచిత



ప్రయాణం కల్పిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మా జీవితాలు మారతాయని వారి గోడు చెప్పుకున్నారు,రేవంత్ రెడ్డి నాయకత్వం బలపరుస్తూ గ్యారంటీ కార్డు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి చెరవెస్తమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అలుపెరుగని కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ముఖ్యం రెండే రెండు నెలల్లో సోనియమ్మ నాయకత్వంలో కేంద్రంలో,రాష్టం లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం తధ్యంనీ బి బ్లాక్ అద్యక్షులు రాయల శాంతయ్యా తెలిపారు

ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్,కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, దన్బాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఓదయ్య,శంకర్,సూరి, నారాయణ , శ్యామ్,కుమార్, ఇస్మాయిల్, గౌస్,నరేష్,సల్మాన్,డానియల్, రెహమాన్, డేవిడ్, శ్రీను, పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దిన్,కలిపాక సత్యనారాయణ, లక్ష్మణ్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అద్యక్షులు శనగ లక్ష్మణ్,యూత్ నాయకులు గుణ, పవన్, మొద్దు శీను,రాజేష్,కుమార స్వామి,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలోని యాదవ సంఘం శ్రీరామ్ యూత్ యాదవ సంఘం శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గామాత అమ్మవారిని బిజెపి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ రాజరాజేశ్వరీ రూపమైన శ్రీ దుర్గామాత అమ్మవారిని భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి తదితరులు దర్శించుకున్న అనంతరం మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కృషి పసిడి పంటలతో రాష్ట్రం తులతూగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి జె పి కిసాన్ మోర్చ రాష్ట ప్రధానకార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు,అమ్మవారి భక్తులు. తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో కేసీఆర్‌పై 100 మంది రైతుల నామినేషన్!

### కామారెడ్డి మాస్టర్ ప్లాన్ వల్ల నష్టపోతున్న రైతులు

### లింగపూర్‌లో రైతుల సమావేశం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (వాయిస్ టుడే): కేసీఆర్ పై నామినేషన్లు వేస్తామని మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు, రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా ప్రకటించారు. నేడు కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు అంశాలపై చర్చించారు. ఆయా గ్రామాల రైతులు నుంచి సలహాలు సూచనలు సేకరించారు. అనంతరం మీడియాతో రైతులు మాట్లాడుతూ తమ భూములు కాపాడుకునేందుకు ఎంతకైనా వెళ్తామని తెగేసి చెప్పారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ కాలేదని, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ను అనవసరంగా బదనాం చేస్తున్నారని మంత్రి కేటీఆర్ సంబంధంలేని మాటలు మాట్లాడారన్నారు. రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కామారెడ్డి మున్సిపల్ వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతోనే తాము ఉద్యమ బాట పట్టామనన్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మొన్న గజ్వేల్ కార్యకర్తలతో సీఎం మాట్లాడుతూ కామారెడ్డిలో తనకు పని ఉండటం వల్లనే అక్కడికి వెళ్తున్నానని కేసీఆర్ చెప్పారని, కేసీఆర్ కు ఇక్కడేం పని ఆయనకు అని రైతులు ప్రశ్నించారు. గజ్వేల్ లో భూములు అయిపోయాయి ఇక్కడికి ఆ పనిమిదే వస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు రాములు ఆత్మహత్య లాంటి ఘటనలు మరోసారి జరగకముందే కేసీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నామని చెప్పిన తర్వాతే కేసీఆర్ కామారెడ్డికి రావాలని సూచించారు. గవర్నర్ ద్వారా మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రతి గ్రామం నుంచి 15 చొప్పున కేసీఆర్ పై 100 నామినేషన్లు వేస్తామని స్పష్టం చేశారు. దానికోసం రైతులందరం పార్టీలకు అతీతంగా సంఘటితం అవుతామని, 9 గ్రామాల్లో రైతులకు సంబంధించిన బంధువులతో కలిసి ముందుకు వెళ్తామన్నారు. 9 గ్రామాల్లోనే కాకుండా నియోజకవర్గం మొత్తం కలియ తిరిగి కాళ్ళు మొక్కి అయినా కేసీఆర్ కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని, తమకు మద్దతిచ్చే వ్యక్తికి ఓటు వేస్తామని స్పష్టం చేశారు.





## సీనియర్ రొటేరియన్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి జన్మదినం ఘనం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- సీనియర్ రొటేరియన్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి జన్మదిన దినం సందర్భంగా భువనగిరి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు జగన్మోహన్ రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలుగుల నాగేశ్వరరావు కార్యదర్శి, నేమురి అశోక్ కుమార్ గౌడ్ కోశాధికారి, చెన్న లక్ష్మణ్ అసిస్టెంట్ గవర్నర్, కొక్కలకొండ నిమ్మయ్య అసిస్టెంట్ గవర్నర్,మాజి అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, మంచికంటి వెంకటేశం, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఎన్నిక అధ్యక్షులు కరిపే నర్సింగ్ రావు, క్లబ్ డైరెక్టర్ పెండెం వేణుగోపాల్ సభ్యులు తాటిపల్లి రవీందర్, సెంట్రల్ క్లబ్ సభ్యులు గూడూరు అశోక్ రెడ్డి, జనని ఫౌండేషన్ సభ్యులు, పడమటి పాండురంగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి మిత్రులు పాల్గొన్నారు.



## దేవి శ్రీ నగేశ్వర శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మ వారి ఆశీస్సులు జమ్మి చెట్టు పూజ

నవరాత్రి ఉత్సవాలు దసరా సందర్భంగా బోధన్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద గల శ్రీ నగేశ్వర శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మ వారి ఆశీస్సులు తీసుకొని అనంతరం జమ్మి చెట్టు పూజ చేసి అనంతరం ర్యాలీ లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి,గ్రామ పెద్దలు , వారి వెంట బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు



## ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకి పండ్ల పంపిణీ

### శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి కిషన్, జన్మదినం

వాయిస్ టుడే, బోధన్: పట్టణంలోసోమవారం, శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి గోపి కిషన్, జన్మదిన సందర్భంగా ఏక చక్రేశ్వర శివాలయంలో పెద్ద హనుమాన్ మందిర్ లొ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకి పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షులు ఎనుగంటి గౌతమ్ గౌడ్. బోధన్ పట్టణ ప్రధానకార్యదర్శి కిరణ్, సీనియర్ నాయకులు పాండవుల భూమన్న,ప్రితం, నర్సింలు శ్రీను, రాజు, బోధన్ మండల ఉపాధ్యక్షులు శ్రీను, బిల్లా విజయ్, బి. వి.స్,నిజామాబాదు జిల్లా కో కన్వీనర్ చింతకుల లోకేష్ గౌడ్, బోధన్ పట్టణ అధ్యక్షులు కాస్ప లింగం విజయ్, శ్రీకాంత్, హరీష్, అనిల్, రాము,లక్ష్మణ్, గంగాధర్, భూమేష్, ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఎడపల్లి స్థానిక ఉద్యోగుల సంఘం భవన ప్రవేశం నేటితో40 సంవత్సరాలు



వాయిస్ టుడే, బోధన్: ఎడపల్లి మండలంలో సోమవారం,మన సంఘ భవన ప్రవేశం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ యం.ఎల్లయ్య యాదవ్, యంపిటిసి లు నాయిడి పోతన్న, గుంజరి రాజు, జైతాపూర్ సొసైటీ చైర్మన్, కరటూరి నారాయణ,మన సభ్యులు పాల్గొన్నారు. 4.10.1984,విజయదశమి నాడే అవతరించి,నేటి దసరాకి 40 వసంతాలు పూర్తి చేసుకున్న మన సంఘం పుట్టు పూర్వోత్తరాలు, 30 సంవత్సరాల పాటు నడిపిన మన ప్రగతి స్కూల్ విషయాలు,గత ఆరేళ్ళు గా కొనసాగిస్తున్న మన సంఘం సేవా కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు స్థానిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, పి.రాజలింగం .మన సేవలను గుర్తించిన నాయకులు. తన వంతు సహాయం గా కొంత నగదును అధ్యక్షులు, అందజేసారు.ఇట్టి సొమ్ము సంఘ సౌకర్యాలకోసం వినియోగించ బడుతుంది. మరిం సహాయ,సహకారాలు అందిస్తామని మన నాయకులు హామీ ఇచ్చారు. 11.45 ని.లకు అధ్యక్షులు టెంకాయ, గుమ్మడి కాయ పగలగొట్టడం,ద్వారా శుభ ముహూర్తం లోనే భవన ప్రవేశం, జ్యోతిని వెలిగించడం,జరిగింది.పాల్గొన్న నాయకులు కూడా మన సంఘ కార్యక్రమాలను ప్రశంసించడం జరిగింది. తరువాత హాజరైన ప్రజా ప్రతినిధులను సన్మానించడం జరిగింది.

## మంత్రి గంగులకి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్



కరీంనగర్, అక్టోబర్ 24 (వాయిస్ టుడే): దసరా పండుగ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ ను మీ సేవ కార్యాలయంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## భువనగిరి పట్టణం 14వ వార్డు హుస్సేనాబాద్ లో జరిగిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణం 14వ వార్డు హుస్సేనాబాద్ లో జరిగిన విజయదశమి ఉత్సవాల్లో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పసిడి పంటలతో రాష్ట్రం తులతూగాలని ఆయన అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం 14వ వార్డ్ కౌన్సిలర్ గుండెగల్ల అంజమ్మ ఎల్లయ్యలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఏవి కిరణ్ కుమార్, టిఆర్ఎస్ నాయకుడు గుండెగల ఎల్లయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న కవ్వంపల్లి

ఇల్లంతకుంట అక్టోబర్ 24(వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ హిందూ వాహిని ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి శరన్నవరోత్రోత్సవాలు భాగంగా యువజన సంఘాల నాయకులతో కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకున్నారు.మానకొండూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో సిరిసంపదలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. హిందూ వాహిని ఉత్సవ సమితి అధ్యక్షుడు మామిడి రాజు, ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ, మండలానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రముఖులకు కృతజ్ఞతలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (వాయిస్ టుడే): బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి గా కాటిపల్లి వెంకట రమణ రెడ్డిని ప్రకటించిన సందర్భంగా పలువురు బిజెపి నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలపారు. మాపై నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చినందుకు బిజెపి నాయకులకు ప్రముఖులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గానికి చరిత్రలో లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.











దసరా పండుగ సందర్భంగా సీఎం కేసిఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీఎం ఆశీర్వాదం తీసుకొన్న హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ. ఈ సంధ్భంగా సీఎం కేసిఆర్ ఇటీవల అమెరికాలో జరిగిన రెండవ వరల్డ్ ఫోరమ్ ఆన్ అర్బన్ ఫారెస్ట్ లో మేయర్ రాష్ట్రం లో జరుగుతున్న గ్రీన్ అభివృద్ధి మరియు హరిత హరం గురించి మేయర్ బాగా వివరించారని ఆమెను మెచ్చుకున్నారు. మేయర్‌తో పాటు బిర్‌యస్ పార్టీ సెక్రటరీ జనరల్ రాజ్యసభ ఎంపి కేశవరావు, TUFIDC చైర్మన్ విప్లవ్ కుమార్ కూడా సీఎంని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



## బిజెపి నాయకులతో సమావేశమైన ఈటెల రాజేందర్

### గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ఈటెల వైపు చూస్తున్నారన్న నాయకులు

గజ్వేల్ వాయిస్ టుడే న్యూస్ :- భారతీయ జనతా పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ హుజరాబాద్ ఎమ్మెల్యే మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్, రాష్ట్ర నాయకులు కప్పర ప్రసాద్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, ఈటల రాజేందర్ గారితో కలిసి గజ్వేల్ నియోజకవర్గం బిజెపి ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు . అనంతరం సమావేశంలో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు బీసీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ఈటెల రాజేందర్ వైపు చూస్తున్నారని , ప్రజలలో సానుభూతి మెప్పు పొందిన నాయకుడు ఈటెల రాజేందర్ అని గజ్వేల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని దీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టేల ఆంజనేయులు యాదవ్, తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ జమాల్పూర్ లక్ష్మీ బాయి నర్సోజి, సంఖ్యా యాదగిరి , భజరంగ్ దల్ జిల్లా అధ్యక్షులు తాటి విఠల్ ,వట్టురుమల్లేశ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి , శ్రీనివాస్ , సంఖ్యా యాదగిరి,దుర్గరాజు యాదవ్, వెంకటేశం గుప్తా, గాండ్ల మల్లేష్ యాదవ్, నాయకులు సిద్దిరాములు యాదవ్, మహేష్ యాదవ్, సాయిబాబా , కౌన్సిల్ మెంబర్ గురువారెడ్డి ,శ్రీనివాస్ ,నందన్ గౌడ్ ,ప్రసాద్ ,రాములు , మహేష్ ,మదు, సురేష్ , అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు గజ్వేల్ నియోజకవర్గం నాయకులు,మండల అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### మలేషియాలో చిక్కుకుని రామకృష్ణను వారి కుటుంబానికి అప్పగిస్తాను హామీ : మేడపాటి ప్రకాష్ రెడ్డి

వాయిస్ టుడే, బోధన్, నవీపేట్ కు చెందిన రామకృష్ణ మలేషియాలో చిక్కుకుని ఇబ్బందిపడుతుండగా వెంటనే ఆయనను తిరిగి భారతదేశానికి సురక్షితంగా తీసుకువచ్చేలా అధికారులతో మాట్లాడడంతో కొన్ని రోజుల క్రితం తిరిగి రావడం జరిగింది వారి కుటుంబానికి అప్పగిస్తానని ఆమె ఇచ్చారు మా కుటుంబం ఎంతో రుణపడి ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ( ఎం.పీ.ఆర్. ) మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన రామకృష్ణ, కుటుంబ సభ్యులు.



## పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

### ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్



కరీంనగర్ అక్టోబర్ 24(వాయిస్ టుడే)కరీంనగర్ లోని స్థానిక జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన వాహన, ఆయుధ పూజా కార్యక్రమాల్లో పోలీసు కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారం అనేది మనకు గొప్ప ఆయుధం అని, విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, రానున్న ఎన్నికలలో రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఎల్ అండ్ ఓ) లక్ష్మీనారాయణ, అడిషనల్ డీసీపీ పరిపాలన రాజు, ఏసీపీ (ఏఆర్ ) సి.ప్రతాప్, సీసీఆర్బీ ఏసీపీ విజయ్ కుమార్, ఆర్ఎస్ఐలు సురేశ్, శ్రీధర్, శేఖర్ బాబు, సీఐలు సృజన్ రెడ్డి, ఆర్ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిలే నిరాహార దీక్ష 35వ రోజు

వాయిస్ టుడే,బోధన్: అంబేద్కర్ చౌరస్తాలో 35వ చేరిన రోజు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు న్యాయపోరాటం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ రిలే నిరాహార దీక్షలు ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో కొడాలి రవి, శ్రీ రాంమూర్తి, విజయ్ కుమార్, రాంచంద్రర్, అభిలాష్, సుబ్బారావు, సుధాకర్, సత్యనారాయణ, రాణం పల్లి శ్రీనివాస్, ఎర్రం శెట్టి వెంకట్ రాజు, (జమ్మి ) మొదలైన వారు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష కు మద్దతు తెలిపిన సంఘీభావం తెలుపుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ( ఎంపి. ఆర్.)



## అడిషనల్ ఎస్ పి నరసింహారెడ్డి ఆధ్వర్యం లో పోలీసు కవాతు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24 (వాయిస్ టుడే): కామారెడ్డి పట్టణం లో మంగళవారం నాడు సాయంత్రం అడిషనల్ ఎస్ పి నరసింహారెడ్డి ఆధ్వర్యం లో పోలీసు కవాతు నిర్వహించారు.ఎన్నికల సందర్భంగా ప్రజలలో అవగాహన, ఏరియా డామినేషన్ కోసం సిక్కిం నుంచి వచ్చిన పోలీస్ 150 మంది బలగాలతో రైల్వే స్టేషన్ నుండి ప్రారంభం అయి సుమారు 6 కిలో మీటర్ లు సిరిసిల్ల రోడ్,గంజి,సుభాష్ రోడ్, ఎస్ సి కాలనీ, పెద్ద మజీద్, నిజాంసాగర్ చౌరస్తా, విద్యా నగర్,కొత్త బస్టాండ్, అశోక్ నగర్,పంచముఖి హనుమాన్ రోడ్, పాత బస్టాండ్,నుండి రైల్వే స్టేషన్ వద్ద ముగించారు. ఈకార్యక్రమం లో డి ఎస్ పి ప్రకాష్ టౌన్ సి ఐ నరేష్ బీక్కనుర్ సి ఐ తిరుపతి రూరల్ సీ ఐ శ్రీనివాస్ లతో కామారెడ్డి డివిజన్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### -మంత్రి గంగుల కమలాకర్





కరీంనగర్ అక్టోబర్ 24(వాయిస్ టుడే)చెడుపై విజయానికి సంకేతంగా, మంచి గెలుపుకు సూచికగా నిర్వహించుకునే పర్వదినం విజయదశమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి గంగుల కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో దేశంలోనే అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా నిలుస్తూ అప్రతిహత విజయాలు నమోదు చేస్తున్న తెలంగాణ, రాబోయే కాలంలోనూ కేసీఆర్ నాయకత్వంలో మరింత అద్భుతమైన ప్రగతి సాధించాలని ఆ ముగ్గురమ్మల మూలపుటమ్మ విజయ దుర్గా దేవిని ప్రార్థిస్తూ అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## శమిపూజలో పాల్గొన్న మంత్రి గంగుల



కరీంనగర్ అక్టోబర్ 24(వాయిస్ టుడే)నగరంలోని స్థానిక కోతిరాంపూర్ లో గల 32వ డివిజన్ లో గిద్దె పెరుమాండ్ల ఆలయంలో మంత్రి గంగుల కమలాకర్ శమి పూజల్లో పాల్గొన్నారు. మొదట ఆలయానికి చేరుకున్న మంత్రి గంగులకు శాలువా కప్పి ఆలయంలోకి ఆలయ కమిటీ బాధ్యులు ఆహ్వానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ మర్రి భావన సతీష్, కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న, ఐలేందర్ యాదవ్, వంగపల్లి రాజేందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు లెక్కల వేణు, ఆలయ కమిటీ చైర్మెన్, కలర్ సత్తన్న, ఆలయ కమిటీ బాధ్యులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పూసాలలో ఘనంగా జమ్మి శమీ పూజ వేడుకలు

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్24(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం పూసాల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో జమ్మి శమీ వృక్షాన్ని ప్రతిష్టింపచేసి శమీ వృక్షానికి దేవాలయ పురోహితులు పూజలు జరిపి అనంతరం పరస్పరంగా ఒకరు అలైబలై తీసుకొని అభినందనలు తెలుపుకున్నారు,అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ప్రతి పనిలో విజయం సాధించాలని, జమ్మి పూజిస్తే జీవితంలో విజయాలు వస్తాయని అన్నారు, దసరా రోజున పాలపెట్టను చూడాలని విపక్షం చూసేందుకు ఊరు చివరకు వెళ్లి పొలాల్లో తిరిగి పాలపిట్ట కనిపించిన తర్వాత సంతోషంగా తిరుగు ప్రయాణం అవుతారు, పాలపిట్టను పరమేశ్వరుడి స్వరూపంగా భావిస్తారన్నారు, మనశ్శాంతికి సాంకేతమని దశమి రోజున పాలపిట్టని చూసే సంప్రదాయం ఉందని కొనియాడారు ఈ కార్యక్రమంలో,పద్నాలుగవ వార్డ్ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి కంకణాల ఆశాలు, మాజీ మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ప్రెసిడెంట్ ఉస్తెం రవి, దేవాలయ కమిటీ చైర్మన్ కోట రంగారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, బిజెపి నాయకులు మల్లేశం, గుర్రాల కిరణ్ యస్ ఎం సి చైర్మన్ దుర్మట్ల శ్రీనివాస్ పురం రమణ, చొప్పరి లక్ష్మి రాజ%శీ% బండి నరసయ్య వడాల శేఖర్ మల్లేశం, శంకరయ్య కత్తర్ల శ్రీనివాస్, కంకణాల బాలకృష్ణ, కొలిపాక రమేష్ పూసాల శంకర్, చొప్పరి సుమన్,వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు పెద్దలు పిల్లలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ శరత్ రావు

ముస్తాబాద్ అక్టోబర్ .24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో బాలఎల్లాగౌడ్ (రిటైర్డ్ టీచర్) గ తల్లి ఇటీవలేమరణించినందున వారిని పరామర్శించిన. ఎంపీపీ.జనగామ శరత్ రావు మరియు యూత్ నాయకులు బైతి నవీన్ పడిగే ఆంజనేయులు ప్రజా ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.



# స్వరాష్ట్రంలో తొలి ప్రతిపక్షం తీన్మార్ మల్లన్నే!

### సామాజిక విశ్లేషకులు శ్రీనివాస్ చారి

మెదక్ అక్టోబర్ 24 వాయిస్ టుడే న్యూస్ :- ప్రజా ఒత్తిడి మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ప్రతిపక్షాలన్నీ కనుమరుగైపోయాయి. 63 సీట్లను మాత్రమే గెలుచుకున్న అప్పటి ఆర్ఎస్( బిఆర్ఎస్)తొలి తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలనే అభివృద్ధి పథకాలుగా మభ్యపెడుతూ, బంగారు తెలంగాణ అనే ఒక కల్పిత భ్రమను ప్రజలందరి కండ్ల ముందు పూయించడంలో విజయవంతం అయ్యింది. అని విద్యావంతులు, సామాజిక విశ్లేషకులు శ్రీనివాస్ చారి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే తెలంగాణ సామాన్యం కేసిఆర్ గారడీలకు ఉబ్బితబిబ్బయ్యారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు స్వలాభాల కోసం తమ నియోజకవర్గ అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేరిపోయారు. నియోజకవర్గాల నుండి గ్రామాల వరకు అన్ని స్థాయిల, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఒక్కరేమిటి వరుసబెట్టి టిఆర్ఎస్ తీర్థం తీసుకున్నారు. కాస్త గట్టిగా నిలబడ్డ వారిని తన రాజకీయ వ్యూహాలతో ఎడమ నుండి కుడి వరకు అన్ని పార్టీల నాయకులను లొంగ తీసుకోవడంలో సమర్థత చూపించాడు తెలంగాణ అధినాయకుడు.

నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ప్రజాబలంతో సాధించుకున్న తెలంగాణ కేవలం నలుగురి కనుసన్నల్లో, అదుపు ఆజ్ఞల్లో కట్టడి అయిపోయిందని మేధావులంతా గుర్తించారు. పేరుకు కూడా ప్రతిపక్షాలు లేకుండా పోయాయి. ప్రజల పట్ల అధికారంలో ఉన్న ప్రభుత్వం మాయమాటలతో దౌర్జన్యాలు సాగిస్తున్న సమయంలో అసలైన ప్రతిపక్షంగా తీన్మార్ మల్లన్న రంగ ప్రవేశం చేశాడు.



ఫేస్బుక్లో లైవ్ ప్రోగ్రాములు చేస్తూ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించాడు. క్యూ న్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానల్ మొదలుపెట్టి తెలంగాణలో మూసుకుపోతున్న ప్రశ్నించే గొంతులలో తొలి గొంతు విప్పాడు. ప్రతిపక్షాలనేవి అసలే లేని సమయంలో తీన్మార్ మల్లన్న ప్రతిపక్షంగా పాలకపక్షంపై యుద్ధం ప్రకటించాడు. తన తెలంగాణ భాషతో, యాసతో, చమత్కారమైన మాటలతో, సున్నితమైన హాస్యంతో, ప్రభుత్వంలోని పెద్దలను, ద్వంద స్వభావాన్ని ప్రజల ముందు నగ్నంగా నిలిపాడు.

బాతాల పోశెట్టి, డ్రామారావ్, తైతక్క, హ్యాపీ రావ్ అంటూ వారిపట్ల ప్రజల్లో అప్పటి వరకు ఉన్న గంభీరతను నెమ్మదిగా అపహాస్యం చేశాడు. దేవతా వస్త్రాల (Empty Looms) కథలోలా! రాజు బరీవాతల (Nude)గా ఉన్నాడని గుర్తించి అతని డొల్లతనాన్ని బయటకు చెప్పిన తొలి బాలుడు నేటి తెలంగాణలో తీన్మార్ మల్లన్న మాత్రమే కాకపోతే మరెవ్వరు!?

అందరూ లోలోపల మథనపడుతుంటే ఈ రాజును, రాజు గారి గంభీరతను తన హాస్యంతో సన్నగా పంచర్ చేసి అపహాస్యం పాలు చేసిన తొలి ప్రతి పక్షం తీన్మార్ మల్లన్న. వోల్టేర్, చార్లీ చాప్లిన్ తర్వాత హాస్యంతో, వ్యంగ్యంతో నియంతను నిద్రపోనీకుండా చేసిన సమకాలీన విప్లవకారుడు తీన్మార్ మల్లన్న. రాజెవరో చెప్పాల్సిన పనిలేదు కదా!? సోషల్ ఎనాలిస్ట్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ తెలిపారు.





# ఎన్నికల సందర్భంగా జిల్లాలో పటిష్ట బందోబస్తు

**పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణను ఫ్లాగ్ మార్చ్ ఎంతగానో దోహదపడుతుంది.**

**వేములవాడ పట్టణంలో జిల్లా పోలీస్, బిఎస్ఎఫ్ సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా పవర్ 24: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజన్న సిరిసిల్ల పోలీసు సిబ్బందికి సహాయంగా బిఎస్ఎఫ్ రెండు కంపెనీల 200 మంది కేంద్ర సాయుధ పోలీసు బలగాలు రావడం జరిగింది. మంగళవారం వేములవాడ పట్టణంలో 100 మంది జిల్లా పోలీస్ సిబ్బందితో కలిసి, 200 మంది కేంద్ర బలగాలతో కలసి పట్టణంలోని లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ నుండి దేవాలయం ముందుగా తిప్పాపూర్ బస్టాండ్, అమరవీరుల స్థూపం నుండి బద్దీ పోచమ్మ విధి,పోలీస్ స్టేషన్, చెక్కపల్లి బస్టాండ్ మీదగా కోరుట్ల బస్టాండ్ వరకు కొనసాగిన ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతులో జిల్లా ఎస్పీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ,..అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని,ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, రాబోయే ఎన్నికలకు సంబంధించి జిల్లాకు 200 మంది బృందంతో కూడిన కేంద్ర బలగాలు వచ్చాయని త్వరలో మరిన్ని బలగాల వస్తాయని అన్నారు.శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు.జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో మొత్తం 560 పోలింగ్ స్టేషన్స్ ఉండగా,ఇందులో 118 క్రిటికల్ స్టేషన్స్ గుర్తించడం జరిగింది అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం. జరుగుతుందని,ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగిలే ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలి.పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు.,జిల్లా పరిధిలోని అవసరమైన ప్రదేశాల్లో 05 చెక్ పోస్టులతో పాటుగా డైనమిక్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అక్రమ నగదు తరలింపు వంటి నేరాలను అడ్డుకునేందుకు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నమని, సరైన పత్రాలు లేకుండా నగదు తదితర వస్తువులు తీసుకెళితే సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో బిఎస్ఎఫ్ కమాండెంట్, అడిషనల్ కమాండెంట్, వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ కరుణాకర్,కృష్ణకుమార్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది,బిఎస్ఎఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన దేవి నవరాత్రి ఉత్సవాలు

**అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**

**– శ్రీ దుర్గామాత యూత్ అసోసియేషన్, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు.**

**– కోలాటం దాండియా ఆటపాటలతో అలరించిన మహిళల నృత్యాలు.**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సద్దిమద్దుల సంఘం శ్రీ దుర్గా మాత యూత్ అసోసియేషన్, స్థానిక ఎడ్ల అంగడి బజార్ లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా దేవి అమ్మవార్లకు నవరాత్రులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు పూజలు నిర్వహించి, గ్రామ పురవీధుల గుండా శ్రీ దుర్గా దేవి అమ్మవారిని డీజే సౌండ్ సిస్టం తో కోలాటాలు, దాండియా నృత్యాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో మహిళల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. అమ్మవారిని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మాత యూత్ అసోసియేషన్ సభ్యులు,దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ కు దూరంగా.... కాంగ్రెస్ కు దగ్గరగా

**నేలకొండపల్లి మండలంలో బీఆర్ఎస్ నేతలు పలువురి రాజీనామా**

**పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**

నేలకొండపల్లి : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ అసంతృప్తులంతా ఒక్కొక్కరిగా పార్టీకి రాజీనామా చేస్తున్నారు. ఆ పార్టీలోని కొందరి నేతల అధిపత్య పోరు తమకు ఇబ్బందికరంగా ఉందని చెబుతూ... ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్నారు. పార్టీకి రాజీనామా చేసిన వారంతా పొంగులేటి శీనన్న వెంటే ఉంటామంటూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలానికి చెందిన మాజీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తేజావత్ కోటేశ్వరరావు, వార్డు మెంబర్ భూక్య భారతి, ధీరావత్ శ్యామాలి, రాజారాం పేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధీరావత్ బాలాజీ, గోబ్రియా, యూత్ నాయకులు వీరన్న, వంశీ తదితరులు బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. అనంతరం ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# బండిపై బగ్గుమన్న చల్ల హరి శంకర్

**ఓట్ల కోసమే హిందూ ముసుగులు అంటూ మండిపాటూ**




కరీంనగర్ అక్టోబర్ 24(వాయిస్ టుడే)ఓట్ల కోసం హిందూ ముసుగులు వేసుకున్న రాజకీయ నాయకులు బండి సంజయ్ రాజాసింగ్ లు అని తమ రాజకీయస్వార్థం కోసం మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారే తప్ప వారికి అభివృద్ధి పై పట్టింపులేదన్నారు కరీంనగర్ టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్. వీరి మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని. రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. కరీంనగర్ 37వ డివిజన్ మీసేవా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన. బండి సంజయ్ ను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలను సంధించారు. సిఎం కెసిఆర్... మంత్రి కెటిఆర్ లపై బండిసంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఓటమి ఎరుగని నాయకుడు తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సిఎం కెసిఆర్ దని. అలాంటి నాయకుడి పై ఇష్టానుసారంగా మాట్లాడడం మంచిదికాదన్నారు. మరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు. స్వరాష్ట్ర సాధన కోసం మంచి ఉద్యోగాన్ని వదిలి. ఉద్యమంలోకి వచ్చిన ఘనత కెటిఆర్ దన్నారు. ఉద్యమమే ఊపిరిగా కొనసాగుతున్న నాటి రోజుల్లో నువ్వు ఎక్కడున్నావు బండి సంజయ్ అంటూ నిలదీశారు. ఎమ్మెల్యేగా సిరిసిల్ల ప్రజల గుండెల్లో కొలువై ఉండి... కల్లోలిత ప్రాంతమైన సిరిసిల్ల దిశాదశను మార్చిన ఘనత కెటిఆర్ దన్నారు. నీకు. కెటిఆర్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్న హరిశంకర్... బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలుంటే 7 నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువై చివరకు ఇతర పార్టీల నుండి అరువుతెచ్చుకుంటున్న ఘనత బిజెపిదన్నారు. ఎంపిగా ఉన్న నిన్ను. డిమోషన్ చేసి ఎమ్మెల్యేగా బరిలో దింపుతున్న పార్టీ బిజెపి అని ఎద్దేవా చేశారు. యువతను రెచ్చగొట్టి ఎంపిగా గెలిచిన నీవు. ప్రధాని మోడి హెూంమంత్రి అమిత్ షా దగ్గర. నీకుటుంబం కోసం భరోసా తీసుకున్ననీవు నిన్ను నమ్ముకున్న ప్రజలకు యువతకు ఎలాంటి భరోసానిచ్చావో చెప్పాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవన్న చల్ల మళ్ళీ సింగిల్ డిపాజిట్ పరిమితమవుతుందన్నారు. నిన్ను నమ్ముకున్న కార్యకర్తలు నాయకులు ఇప్పుడు మంత్రి గంగుల సమక్షంలో బిఆర్ఎస్ లోకి వస్తున్నారన్న హరిశంకర్ మీ పార్టీ 13 మంది కార్పోరేటర్లు ఇప్పుడు నీతో ఉండేందుకు సిద్ధంగా లేరన్నారు. ఇప్పటి వరకు ఓటమి అంటూ ఎరుగని నేత గంగుల కమలాకర్ పై పోటీ చేస్తే. ఓటమి తప్పదనే. బండి సంజయ్ ఇతర నియోజకవర్గాలకు వలస పోయేందుకు యత్నించాడని ఎద్దేవా చేశారు. ఎక్కడికి పోయిన ఓటమి తప్పదని భావించిన ఆ పార్టీ అధిష్టానం కరీంనగర్ నుండే బరిలో దింపిందని. మరోసారి మంత్రి గంగుల పై ఓటమి పాలవడం ఖాయమని వరుసగా 4వ సారి గంగుల అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమన్నారు. ఓ వైపు తిరుమల తిరుపతి దేవస్థానం, మరో వైపు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి దేవస్థాన నిర్మాణం ఏటా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు జరుపుతున్న అసలైన హిందువు గంగుల కమలాకర్ అని అన్నారు. అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికం కలగలిపిన గొప్ప నగర నిర్మాత గంగుల కమలాకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చల్లహరిశంకర్ తో పాటు గడ్డం ప్రశాంత్ రెడ్డి, షౌకత్ ఆలీ, గంగాధర చందు ,నవాజ్ శ్రీనివాస్ రెడ్డి రవి వొడ్నాల రాజు పాల్గొన్నారు.



## కిష్టాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పోచయ్య ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు

మెదక్ తూప్రాన్ వాయిస్ టుడేన్యూస్ :– మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో దసరా పండుగ ఉత్సవాలు సంబరాలు ఘనంగా జరిగాయి. కిష్టాపూర్ సర్పంచ్ పిట్ల పోచయ్య ముదిరాజ్ విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పాలపిట్టను చూసిన అనంతరం సర్పంచ్ పోచయ్య దంపతులు గ్రామస్తుల సమక్షంలో శమీ వృక్షంతో, స్థానిక దేవాలయం వద్ద జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచ్, కిష్టారెడ్డి, మైపాల్ రెడ్డి, రవీందర్, శ్రీశైలం, గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా దసరా ఉత్సవాలు

**సర్పంచ్ సొంత ఖర్చులతో ఘనంగా దసరా వేడుకలు**

**ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ వెంకట్ రెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 24 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కన్నుల పండువగా దసరా సంబరాలు ఘనంగా జరిగాయి. ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను గ్రామస్తుల సహకారంతో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా జంబి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేసిన గ్రామస్తులు. ఎన్నడు లేని విధంగా సర్పంచ్ పెద్దబడి ముందు మహారాష్ట్ర నుండి డోలు మేళం కళాకారులను అలాగే డిస్కో లైటింగ్, సౌండ్ సిస్టంను తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఒకరినొకరు జంబి పెట్టుకుంటూ అలయబలై తీసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దసరా వేడుకలు చూడడానికి పక్కా గ్రామాల ప్రజలు తండోపతండాలుగా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చేరుకొని తిలకించారు. దీంతో ఎల్లారెడ్డిపేటలో వెంకట్ రెడ్డికి ప్రశంసల వర్షం కురిపించారు. దసరా వేడుకల్లో శుభాకాంక్షలు పేరుతో స్థానిక సర్పంచ్ వెంకట్ రెడ్డి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, వినోద్ కుమార్ ఫోటోలను వేయడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. వెంటనే అక్కడికి చేరుకున్న ఎల్లారెడ్డిపేట సిఐ శశిధర్ రెడ్డి, ఫ్లెక్సీలను తొలగించాలని ఆదేశించారు. అక్కడికి చేరుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించడం జరిగింది. గరుడ సేవపై పెరుమాళ్లను ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా తీసుకెళ్లారు. మహిళలు మంగళహారతులతో భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు...ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బోధన్‌లో ఘనంగా అమ్మవారి శోభయాత్ర



వాయిస్ టుడే, బోధన్: దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోధన్ పట్టణంలోని మంగళవారం,ఏక చక్రేశ్వర శివాలయంలో, సార్వజనిక్, రాకాసిపేట్, లోని పలు దేవి ,శోభయాత్రలో, ప్రధాన వీధిలో కూడలి గుండా, కోలాటలు, నృత్యాలు, భజనలతో డీజే శోభాయాత్రలు పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎం.పీ. అర్,) , వడ్డీ మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు వారి వెంట జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ప్రధాన కార్యదర్శి వాసు, తదితరులు ఉన్నారు,

## దుర్గదేవి నవరాత్రి ఉత్సవాల సందర్బంగా అమ్మవారి దర్శించుకుని వడ్డీ మోహన్ రెడ్డి

వాయిస్ టుడే, బోధన్: రెంజల్ మండల్, మంగళవారం కందకుర్తి అమ్మవారి మండపంలోని దుర్గదేవిని దర్శించుకొని,అమ్మవారి ఆశీస్సులు అన్నదానం కార్యక్రమం భక్తులకు పిల్లలకు వడ్డిస్తున్న, తీసుకొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డి మోహన్ రెడ్డి, వారి వెంట రెంజల్ మండల అధ్యక్షులు గోపిక్రిష్ణ,వైస్ ఎంపీపీ క్యాతం, యోగేష్,ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీను,ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతి బుజ్జి,నాగేపూర్ సొసైటీ వైస్ చైర్మన్ సత్యం రెడ్డి,సీనియర్ నాయకులు మేక సంతోష్,ప్రసాద్, బాబు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

